# సరిచూచుకొనుటకు చెక్ లిస్ట్

1. గుర్తింపు ధృవీకరణము : వోటరు ధృవీకరణ పత్రము/ పాస్ పోర్టు / డ్రైవింగ్ లైసెన్సు / పాన్ కార్డు / యజమాని, భాగ స్వామి లేక(కంపనీ అయినట్లయితే) డైరెక్టరు యొక్క ప్రస్తుత బ్యాంకరు ద్వారా వారి సంతకముల గుర్తింపు.
2. నివాస ధృవీకరణము : భాగ స్వామి లేక (కంపనీ అయినట్లయితే) డైరెక్టరు యొక్క ఇటీవలి టెలీఫోన్ బిల్లు/కరెంటు బిల్లు/ఆస్తి పన్ను రశీదు/ పాస్ పోర్టు / వోటరు ధృవీకరణ పత్రము.
3. వ్యాపార చిరునామా ధృవీకరణ పత్రము.
4. దరఖాస్తుదారుడు మరి ఏ ఇతర బ్యాంకు/ఆర్థిక సంస్థకు బకాయీ (ఎగవవేత) దారుడు అయి ఉండ కూడదు.
5. కంపనీ సంస్థాపన మరియు నియమావళి పత్రము/భాగ స్వాముల భాగస్వామ్య ఒప్పంద దస్తావేజులు, మొ!!
6. ఇటీవలి ఆదాయపు పన్ను రిటర్నుల తో బాటు వ్యవస్థాపకుల మరియు హామీదారుల ఆస్తుల మరియు అప్పుల పట్టీ వివరణలు.
7. కిరాయి ఒప్పంద పత్రము (ఒక వేళ వ్యాపారము అద్దె భవంతిలో ఉన్నట్లయితే) మరియు వర్తించినచో, కాలుష్య నియంత్రణ మండలి నుంచి అనుమతి పత్రం.
8. ఎస్.ఎస్.ఐ. / ఎమ్.ఎస్.ఎమ్.ఈ. రిజిష్ట్రేషన్. (అవసరమైనసందర్భాలలో).
9. నిర్వహణ మూలధన ఋణ సదుపాయముల కొరకైతే రాబోయే రెండు సంవత్సరాల ఆస్తి-అప్పుల పట్టిక ప్రణాళికలు మరియు కాల పరిమితి రుణానికైతే రుణ వ్యవధి కి గాను ఆస్తి-అప్పుల పట్టిక ప్రణాళికలు సమర్పించవలెను.
10. ప్రాధమిక మరియు అదనపు హామీలకై ఇవ్వబడే ఆస్తుల తాలూకా లీజు దస్తావేజుల/నకళ్ళు.
11. దరఖాస్తుదారుడు షెడ్యూలు కులము/తెగలకు చెందిన వ్యక్తి అయితే సంబంధిత ధృవీకరణ పత్రములు.
12. కంపనీలో అధికమొత్తంలో పెట్టుబడి షెడ్యూలు కులము/తెగలకు చెందిన వ్యక్తుల మహిళలకు చెందినదిగా నిర్ధారించుకొనుటకు కంపనీ రిజిష్ట్రారు వద్ద నుండి నమోదు ప్రమాణ పత్రము.

**` 25 లక్షలకు పైబడిన ఋణాలకు సంబంధించి.**

13. యూనిట్ వివరములు (వీటిలో కంపనీ వ్యవస్థాపకుల, ఇతర డైరెక్టర్ల పేర్లు కంపనీ కార్యకలాపాల వివరములు, కార్యాలయముల మరియు కార్ఖానాల చిరునామాలు, వాటాదారుల నిష్పత్తి, మొ!! వివరములు కూడా పొందు పరచ వలెను).
14. (ఉన్నట్లయితే) అనుబంధ/గ్రూపు కంపనీల యొక్క గత మూడు సంవత్సరముల ఆస్తుల-అప్పులపట్టీ.
15. ప్రాజెక్టు ఋణాల కొరకైతే (కాల పరిమితి నిధులు అవసరమైనచో) సమకూర్చుకొనవలసిన యంత్ర సామగ్రి వివరములు, ఎవరి వద్ద నుంచి కొనుగోలు చేయుచున్నారు, వాటి విలువ, సరఫరాదారుల పేర్లు, యంత్రముల సామర్ధ్యము, వినియోగించుకొనదలచిన సామర్ధ్యము, ఉత్పాదన, విక్రయాలు, ఆశించిన లాభ నష్టాలు, ఋణ అవధికి సంబంధించిన కాలానికి ఆస్తుల-అప్పులపట్టీలు, శ్రామికుల వివరములు, వినియోగించుకొనదలచిన సిబ్బందికి సంబంధించిన ఆర్థిక వివరములు మరియు అట్టి ఆర్థిక వివరముల అంచనాలకు సంబంధించిన ఆధారములు,మొ!! పొందు పరచిన ప్రాజెక్టు నివేదిక సమర్పించ వలసి ఉంటుంది.
16. నిర్మాణ ప్రక్రియ (అవసరమైన చోట్ల) కంపనీ కార్య నిర్వహణాధికారుల ప్రధాన వివరములు, ఏదేని ఒప్పంద పత్రాలు, వినియోగించే ముడి సరకులు, వాటి సరఫరాదారులు కొనుగోలుదారుల వివరములు, ప్రధాన పోటీదారుల వివరములు, వారితోపోల్చుకున్నప్పుడు కంపనీ బలములు బలహీనతలు, మొ!! ..

*(ఈ జాబితా సూచన ప్రాయమేగాని సమగ్రమైనదిగా భావించరాదు. విభిన్న ప్రాంతముల యొక్క స్థానిక అవసరాలరీత్యా మరిన్ని అంచనాలు జోడించబడవచ్చును.)*

*****